క్లుప్తంగా

గిన్నిస్ బుక్‌లో స్థానం


గిన్నిస్ రికార్డుతో మాన్వి

ఖమ్మం అర్బన్: హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొన్న ఖమ్మంకు చెందిన గుత్తికొండ మాన్వి గిన్నిస్ బుక్‌లో స్థానం సాధించింది. భరత్ కళా అకాడమీ ఆధ్వర్యాన 4,218 మందితో ఈ నృత్యప్రదర్శన ఏర్పాటుచేశారు. ఇందులో మమత దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వెంకటేశ్వరరావు – డాక్టర్ అనితారావు కుమార్తె మాన్వి కూడా పాల్గొంది. ఖమ్మంలోని శృతిలయ నృత్య విద్యాలయంలో లక్ష్మీనారాయణ వద్ద శిక్షణ పొందుతున్న ఆమె గిన్నిస్ బుక్ రికార్డులో స్థానం సాధించగా పలువురు అభినందించారు.

గంగపుత్రుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి

ఖమ్మం మామిళ్లగూడెం: గంగపుత్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కన్నం ప్రసన్నకృష్ణ ఆధ్వర్యాన శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థులకు హాస్టల్ వసతి, సమావేశాలు నిర్వహించుకొనుటకు జిల్లా కేంద్రంలో ఖాళీ స్థలంతో పాటు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శి డి.మంగారావు, కోశాధికారి పి.సుధాకర్, వెంకట్, నగర అధ్యక్షుడు కృష్ణ, వేణు, మురళి, వెంకటసత్యనారాయణ, సత్యనారాయణ, బలరాం శంకర్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి వరకు రుద్రాక్షల ప్రదర్శన


రుద్రాక్ష మాలలు విక్రయిస్తున్న నిర్వాహకుడు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని ఆర్‌ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 5వ తేదీ వరకు రుద్రాక్షలు, కరుంగళి మాలల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్‌కు చెందిన రుద్రాక్ష నిపుణుడు దుర్గాప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేపాల్‌కు చెందిన ఏకముఖ రుద్రాక్ష నుంచి 21 ముఖముల రుద్రాక్షలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. తమ వద్ద కరంగళి మాలలతో పాటు స్ఫటిక మాలలతో పాటు కరింగ, నవరత్న, సిద్ధమాలలు లభిస్తున్నట్లు తెలిపారు.

భూ నిర్వాసితులకు తీవ్ర అన్యాయం

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మున్నేరు భూ నిర్వాసితుల ఐక్యవేదిక కన్వీనర్ అల్లిక వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఇళ్లు కలిగిన నిర్వాసితులకు రెండు ప్లాట్లు, ఖాళీ స్థలం ఉన్నవారికి ప్లాటు ఇస్తామని చెప్పి రవాణా సౌకర్యం లేని సుదూర ప్రాంతంలో ఇస్తామని అధికారులు చెప్పడం తీవ్ర అన్యాయమన్నారు. రమణ, జ్యోతి, పేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్ అధికారిగా బచ్చోడు యువకుడు


నియామక పత్రం అందుకుంటున్న నాగరాజు

తిరుమలాయపాలెం: ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాల్లో మండలంలోని బచ్చోడు గ్రామానికి చెందిన తిమ్మిడి వెంకన్న – సుభద్ర దంపతుల కుమారుడు డాక్టర్ తిమ్మిడి నాగరాజు ఎంపికయ్యా రు. ఈ నెల 2న విధుల్లో చేరాడు. నాగరాజు మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో చదివాడు. పిండిప్రోలులో ఇంటర్, ఎస్‌ఆర్ అండ్‌బీజీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు. ఓయూ ఆర్ట్స్ కాలేజీలో బీఈడీ పూర్తి చేసి అక్కడే పీహెచ్‌డీ చేసి, 20 23లో డాక్టరేట్ పట్టా పొందారు. జూన్ 2023న రైల్వే ఉద్యోగం సాధించి.. తర్వాత సంక్షేమ హాస్టల్ అధికారిగా ఉద్యోగం సాధించాడు.

నివాళి

ఖమ్మంరూరల్: మండలంలోని ఆరెకోడుకు చెందిన తిప్పసముద్రం శిల్ప శనివారం మృతి చెందగా.. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం నివాళులర్పించారు. కాచిరాజుగూడెంలో ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ తిరుపతమ్మ కుటుంబసభ్యులను పరామర్శించారు. నాయకులు రంగారెడ్డి, సుదర్శన్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలు అందిపుచ్చుకునేలా..


బాలభవన్‌లో చిత్రలేఖనం నేర్పిస్తున్న ఉపాధ్యాయుడు


నృత్యం శిక్షణ పొందుతున్న బాలికలు

వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం
- వేదికగా మామిళ్లగూడెం బాలభవన్
- జూన్ 15 వరకు శిక్షణ
- ఆసక్తి కనబరుస్తున్న తల్లిదండ్రులు

ఖమ్మం సహకారనగర్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు నృత్యం, డ్రాయింగ్ తదితర పోటీలు అవసరం. అటువంటి వాటిని నేర్పించేందుకు తల్లిదండ్రులు సైతం ఆసక్తి కనబరుస్తుండగా.. రానురాను శిక్షణ శిబిరాలకు ఆదరణ ఎక్కువవుతోంది. అందరి కంటే తమ పిల్ల లు చదువులో ముందుండాలని అని ఆలోచిస్తూనే.. ఇతర రంగాల్లోనూ రాణించేలా ఏదో ఒకటి నేర్పించాలని చూస్తున్నారు. ఈనేపథ్యాన వేసవి శిక్షణకార్యక్రమాలు ఓ కొత్త వేదికగా మారాయి. నగరంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో వేసవి శిక్షణశిబిరాలు నిర్వహిస్తుండగా.. ప్రభుత్వం సైతం తాము తక్కువేమి కాదంటూ ఈనెల 1 నుంచి జూన్ 15 వరకు బాలభవన్‌లో శిబిరాలను నిర్వహిస్తోంది.

బాలభవన్‌లో సందడి..
ఇప్పటికే నగరంలోని ప్రైవేటు పాఠశాలల్లో చదువుకున్న వారు వివిధ సమ్మర్ క్యాంపులతో పాటు ప్రైవేటుగా సైతం పలు రకాల శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పొందుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాల ల్లో చదివిన విద్యార్థులకు సైతం వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు నగరంలోని మామిళ్లగూడెంలోని బాలభవన్ వేదికగా మారింది. ఈ ఏడాది డ్రాయింగ్, క్రాఫ్ట్స్, కూచిపూడి, జానపద నృత్యం(డ్యాన్స్) సంగీతం (గాత్ర సంగీతం), ఇంజనీరింగ్ బేసిక్ లెవల్స్(ఈబీఎల్) అంశాలపై శిక్షణ ఇస్తుండగా.. ఇప్పటి వరకు 50 మంది విద్యార్థులు హాజరయ్యారు.

శిక్షణ ఇలా..
పాఠశాల స్థాయి విద్యార్థులు తమకు నచ్చిన కోర్సులను ఎంపిక చేసుకొని శిక్షణకు హాజరయ్యే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.50 ఉండగా.. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు తాము ఎంచుకున్న కోర్సులో జూన్ 15వ తేదీ వరకు శిక్షణ పొందనున్నారు.

స్పందన బాగుంది



బాలభవన్‌లో వేసవిశిక్షణ శిబిరాన్ని ఈ నెల 1వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నాం. విద్యార్థుల నుంచి స్పందన బాగుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమకు నచ్చిన విభాగాలను ఎంపిక చేసుకొని సద్వినియోగం చేసుకుంటున్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఎక్కువగా డ్రాఫ్ట్స్, నృత్యం, సంగీతం తదితర అంశాల్లో శిక్షణ పొందాలని భావిస్తున్నారు.

– రాధ, సూపరింటెండెంట్, బాలభవన్

ఐదేళ్ల నుంచి నేర్చుకుంటున్నా..



ఖమ్మంలోని బాలభవన్ లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులు బాగున్నాయి. నేను గత ఐదేళ్ల నుంచి ఈ శిక్షణ తరగతులకు హాజరవుతున్నాను. ఆర్ట్స్, క్రాఫ్ట్స్, గాత్ర సంగీతం, డ్యాన్స్ అంశాల్లో శిక్షణ తీసుకుంటున్నా. శిక్షకులు చాలా ఓర్పుతో నేర్పిస్తున్నారు. ఈ విషయంలో బాలభవన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు.

– మిట్టకోట అనిత, 8వ తరగతి

శిక్షణ బాగుంది..



బాలభవన్‌లో నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో డ్రాయింగ్, క్రాఫ్ట్ నేర్చుకుంటున్నా. ఇదే మొదటి సంవత్సరం. ఇక్కడ ఇంత చక్కటి కల్చరల్ యాక్టివిటీస్ నిర్వహిస్తారని నాకు తెలియదు. చాలా మంచిగా నేర్పిస్తున్నారు. శిక్షణ బాగుంది. మా సార్‌కు, బాలభవన్ నిర్వాహకులకు అభినందనలు.

– వెంకటసాయి, ఖమ్మం

అభివృద్ధిలో రాజీ లేదు


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాంరెడ్డి


చెక్కు అందజేస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మం అర్బన్/ఖమ్మం వన్‌టౌన్: నగర అభివృద్ధి విషయంలో ఏ మాత్రం రాజీ పడేది లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మం 7వ డివిజన్ టేకులపల్లిలో రూ.40.40 లక్షలతో, 49వ డివిజన్ మామిళ్లగూడెంలో రూ.60లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లు, స్మార్ట్ డ్రెయిన్లు, కల్వర్టు పనులకు ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి శనివారం శంకుస్థాపన చేశాక మంత్రి మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో పాత విధానాలు కాకుండా భవిష్యత్ అవసరాల దృష్ట్యా నాణ్యతతో చేయాలని సూచించారు. పనుల్లో లోపాలు ఉంటే కార్పొరేటర్లు, డివిజన్ పెద్దలు కమిషనర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఖాళీ స్థలాలను యాజమానులు శుభ్రం చేయించకపోతే, మున్సిపాలిటీ ద్వారా నోటీసులు ఇస్తామని చెప్పారు. రోడ్లపై ప్రార్థనా మందిరాలు నిర్మిస్తే ప్రారంభ దశలోనే చర్యలు తీసుకోవాలని, మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. తొలుత క్యాంపు కార్యాలయంలో 163 మందికి రూ.1,63,18,900 విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రి చేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్లు, నాయకులు దొంగల సత్యనారాయణ, కమర్తపు మురళి, మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, కన్నం వైష్ణవి, కొత్తపల్లి నీరజ, గజ్జెల్లి లక్ష్మి, పాలెపు వెంకటరమణ, రావూరి సైదుబాబు, పాపారావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, పర్వతి శ్రీను, సాధు రమేష్‌రెడ్డి, యల్లంపల్లి హన్మంతరావు, మాజీ మేయర్ పాపాలాల్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, తదితరులు పాల్గొన్నారు.

గోశాలను సందర్శించిన మంత్రి
ఖమ్మం గోపాలపురంలోని శ్రీకృష్ణ గోశాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా గోవుల బాగోగులు, ఆహారంపై ఆరా తీశారు. భారత సంప్రదాయంతో గోమాత ముడిపడి ఉన్నందున వాటి సంక్షేమానికి అందరూ కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ నాయకుడు తుపాకుల యలగొండస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన
ఖమ్మంసహకారనగర్: పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు. శనివారం కలెక్టరేట్‌లో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యాన కలెక్టర్‌ను కలవగా.. ప్రతిభ చూపిన విద్యార్థులు జీవితంలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్లు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, డాక్టర్ గొల్ల పూడి వీరేంద్రచౌదరి, సీఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల జాబితా విచారణ పూర్తి చేయాలి

నేలకొండపల్లి: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై చేపట్టిన విచారణను శరవేగంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ ఎం.యర్రయ్య సూచించారు. శనివారం మండలంలోని అనాసాగారం, ముజ్జుగూడెం తదితర గ్రామాల్లో ఇరిగేషన్ ఏఈ రుత్విక్‌రెడ్డిలు ఇందిరమ్మ కమిటీలు ఇచ్చిన జాబితా ఆధారంగా పరిశీలించి లబ్ధిదారుల గురించి ఆరా తీస్తున్నారు. సర్వేను ఎంపీడీఓ పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.

తడిసిన ధాన్యాన్ని కొనాలని వినతి


తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

నేలకొండపల్లి: ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం స్థానిక తహసీల్దార్ మాణిక్‌రావుకు మండల కమిటీ ఆధ్వర్యాన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు దాటినప్పటికీ కాంటాలు వేయడం లేదని, కాంటాలు వేసిన బస్తాలను ఎగుమతి చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరుగు పేరుతో ఇబ్బంది పెడుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కొనుగోలు, కాంటాలు చేపట్టాలని, లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కులగణన నిర్ణయం పట్ల మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కశ్మీర్‌లో ఉగ్రవాద దాడిని ఖండిస్తూ పాకిస్తాన్ జెండాను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు రవికుమార్, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మన్నె కృష్ణారావు, మల్లెబోయిన గోవిందరావు, కోటి హనుమంతరావు, తంగెళ్ల సతీష్, తొగాటి నాగాచారీ, కందరబోయిన గోపి, కొండా హర్ష, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం ఆందోళన
తిరుమలాయపాలెం: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యాన శనివారం బందంపల్లి వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి తుల్లూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో నెల రోజులుగా అధికారులు కొనుగోళ్లు చేయడం లేదని, మిల్లర్లు క్వింటాకు 5 కేజీల తరుగు తీస్తున్నారని ఆరోపించారు. అకాల వర్షంతో పంటను కాపాడుకునే పరిస్థితి లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న వ్యవసాయాధికారి శరత్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ అధికారులతో మాట్లాడి వెంటనే కొనుగోళ్లు జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీను, బింగి రమేష్, దాసరి మహేందర్, కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కులగణనతో సామాజిక ఐక్యత


కూసుమంచి: పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కూసుమంచి: భారతదేశ వ్యాప్తంగా కుల, జనగణనను కేంద్రం చేపట్టం వలన సామాజిక ఐక్యత పెంపొందుతుందని బీజేపీ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నున్నా రవికుమార్, మండల ఇన్‌చార్జ్ రేఖా సత్యనారాయణ అన్నారు. శనివారం కూసుమంచిలో ప్రధాని మోదీ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. కులగణనను ప్రజలు స్వాగతించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షురాలు పుణ్యవతి, పార్టీ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, రవిరాథోడ్, హటియా నాయక్, ప్రభాకర్, గుండా ఉపేందర్‌రెడ్డి, మహేందర్ నాయక్, నరేష్, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటాం
ఖమ్మం మామిళ్లగూడెం: కుల గణన నిర్ణయం అద్వితీయమని బీసీ జేఏసీ అధ్యక్షుడు పాల్వంచ రామారావు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మోదీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఖమ్మం సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించగా.. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య యాదవ్, ఓబీసీ మోర్చా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా సత్యనారాయణ, నాయకులు మందడపు సుబ్బారావు, టీవీ రాజు, బీవీ రాఘవులు, పెరుగు వెంకటరమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● నీరు నిండుగా.. రైతుకు పండుగ!


సాగర్ జలాలతో కళకళలాడుతున్న బావోజితండా చెరువు

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది వేసవిలో మండలంలోని బావోజితండా జలకళను సంతరించుకుంది. వాన లేకుండా చెరువులో అలుగు లెవల్ వరకు నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాగర్ ప్రధాన కాల్వపై ఏర్పాటు చేసిన మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ట్రయల్ రన్ ద్వారా మండలంలోని చెరువులను నింపే ప్రక్రియ ప్రారంభించగా.. శనివారం నాటికి చెరువు అలుగు లెవల్‌కు చేరింది. ఇప్పుడే ఇలా ఉంటే మున్ముందు సాగుకు నీటి కొదువ ఉండదని రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.

– రఘునాథపాలెం

సంక్షిప్తంగా..

● ముగిసిన జన విజ్ఞాన వేదిక శిక్షణ శిబిరం


పుస్తకాలు అందిస్తున్న జన విజ్ఞాన వేదిక బాధ్యులు

ఖమ్మంసహకారనగర్: జన విజ్ఞాన వేదిక, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం సంయుక్త ఆధ్వర్యాన గత నెల 28 నుంచి శనివారం వరకు పిల్లలకు నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణా శిబిరం ముగిసింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జన విజ్ఞాన వేదిక సీనియర్ కార్యకర్త జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లెంపాటి వీరభద్రం మాట్లాడుతూ.. పిల్లలను భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. శిబిరం ముగింపు సందర్భంగా పాటలు, పద్యాలు, కథలు చెప్పిన పిల్లలకు బహుమతులుగా వేమన పద్యాలు, నీతికథలు, స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల జీవిత చరిత్ర పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక, టీపీఎస్‌కే రాష్ట్ర జిల్లా కమిటీ బాధ్యులు, సభ్యులు నాగేశ్వరరావు, శివనారాయణ, మోహన్, రామారావు, ఎల్‌వీ రెడ్డి, అరుణశ్రీ, సునంద, విజయలక్ష్మి, మల్లిక, రాఘవయ్య, ఐలయ్య, ఏసోబు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


● 'బడిబాట' కరపత్రాల ఆవిష్కరణ
ఖమ్మంరూరల్: మండలంలోని జలగంనగర్‌ఉన్నత పాఠశాలలో చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని ఎంఈఓ శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, దుస్తులు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు అందించబడతాయని,ఇటీవల విడుదలైన ఎస్సెస్సీ ఫలితాల్లో ఇదే పాఠశాలకు చెందిన పి.వెన్నెల మండలంలోనే ప్రథమ స్థానం సాధించడం ప్రభుత్వ పాఠశాలల పనితీరుకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్యాంసన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

● కార్పొరేట్ సెలూన్లను వ్యతిరేకిస్తూ వినతులు
ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో కొంతమంది ప్రైవేట్ పెట్టుబడిదారులు కార్పొరేట్ స్థాయిలో సెలూన్లను ఏర్పాటు చేస్తుండడంతో తాము ఉపాధి కోల్పోతున్నామని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని నగర నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఐక్య వేదిక అధ్యక్షుడు ఎలమందల జగదీష్ అన్నారు. దీనిలో భాగంగా నగరంలో ప్రభుత్వాధికారులతో పాటు రాజకీయ పార్టీల నేతలకు వినతులు అందజేస్తున్నామన్నారు. శనివారం బీఆర్‌ఎస్ జిల్లా కార్యాయలంలో పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజుకు కార్పొరేట్ సెలూన్ల విస్తరణను అడ్డుకునేందుకు సహకరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈమేరకు నాయీ బ్రాహ్మణులకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.

● యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న పాలకులు
ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంరూరల్: దేశ జనాభాలో సగ భాగం కలిగిన యువశక్తిని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి నాన బాల రామకృష్ణ ఆరోపించారు. ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఏఐవైఎఫ్ పతాకాన్ని రామకృష్ణ ఆవిష్కరించి మాట్లాడారు. అలాగే ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం పరిధిలో సంఘం రాష్ట్ర నాయకుడు ఘనవరపు ఉపేందర్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. యువత దేశానికి వెన్నుముక అని సమాజంలో జరిగే అన్యాయాలపై గలమెత్తి నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యా, ఉపాధి, వైద్యం అనే అంశాలపై నిరంతరం పోరాటం చేసే యువజన సంఘానికి చెందిన ప్రతీ ఒక్క యువకుడు ఒక మిలిటెంట్ నాయకుడిగా ఎదగాలని తెలిపారు. ఉపాధి అవకాశాల కోసం తమ సంఘం ఆధ్వర్యాన ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దోజు శ్రావణ కుమార్, సహాయ కార్యదర్శి మామిళ్ల శ్రీనాథ్‌రెడ్డి, మల్లెబోయిన ఉపేందర్, ఉపాధ్యక్షుడు రవి, నాయకులు ఎం. శ్రీనాథ్‌రెడ్డి, మిడకంటి చినవెంకటరెడ్డి, దండి సురేష్, చెరుకుపల్లి భాస్కర్, మహేష్, దశరథ్, గణేష్, హరి, సాయి, వెంకటేష్, అజయ్, కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

● పార్టీని బలోపేతం చేయాలి
తిరుమలాయపాలెం: నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పార్టీ పాలేరు నియోజకవర్గ పరిశీలకుడు మల్లెంపాటి అప్పారావు, కన్వీనర్ కొండబాల కరుణాకర్ సూచించారు. సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా పిండిప్రోలు శివారు పాపాయిగూడెంలో శనివారం నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామ కమిటీల ఎన్నికల విధివిధానాలను వివరించడమే కాక గ్రామ కమిటీలకు అర్హుల పేర్లు సేకరించారు. నాయకులు నామా ప్రసాద్, కొలిశెట్టి భిక్షం, కొప్పుల వెంకట్రావు, మల్లెంపాటి లహరిన్, పుసులూరి రమేష్, గొర్రెపాటి కృష్ణమోహన్, నరాటి బాలకృష్ణ, కనుమర్లపూడి రమేష్, ఉయ్యాల ఉపేందర్, దడిదల రమేష్, వీరెల్లి శ్రావణ్, సూర్యనారాయణ, మోహన్ రావు, రమావత్ భిక్షం, వెంకన్న పాల్గొన్నారు.

● విద్యార్థులకు చేయూత


మజ్జిగ పంపిణీ చేస్తున్న క్లబ్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున రూ.5వేలు అందించారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవీ క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, జయలలిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అందించినట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. అనంతరం గాంధీచౌక్‌లో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు రాధాకృష్ణమూర్తి, దివాకర్ గుప్తా, వర ప్రసాద్, శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు చంద్రరావు, రమేష్, మృత్యుంజయరావు, పుల్లారావు, రామకృష్ణ, విశ్వనాథ్‌గుప్తా, క్లబ్ నగర అధ్యక్షులు, స్థానిక కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్‌రావు, సతీష్, హరిబాబు, రామారావు పాల్గొన్నారు.

● రాజీవ్ గృహకల్ప ఇళ్లపై పట్టింపు కరువు
ఖమ్మం మామిళ్లగూడెం: రాజీవ్ గృహకల్ప ఇళ్లను ఇల్లులేని నిరుపేదలకు ఇవ్వాలని సీపీఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడు మొహమ్మద్ సలాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం 32వ డివిజన్ జహీర్పురతండలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇళ్లను కట్టి 20ఏళ్లు దాటి ఎక్కడికి అక్కడ పెచ్చులు ఊడుతున్నా పట్టించుకునే నాథుడే లేడన్నారు. ఇకనైనా ఇళ్లను పేదలకు పంచి ఆదుకోవాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా నూతన కార్యదర్శి డోనవాన్ సురేష్, సభ్యులుగా దేవత్, రాము, డోనవాన్ కుమార్, దుంగ్రోత్ దుర్గా ప్రసాద్, శ్రవణ్, అంగిడి భిక్షమయ్య, దేవత్ చిన్నోడు, బి.వాసులు నియమితులయ్యారు. ఈ సమావేశంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనెశేఖర్, నగర నాయకుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

● రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడాలి
కూసుమంచి: భారత రాజ్యాంగ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని రాజ్యంగ పరిరక్షణ వేదిక అధ్యక్షుడు సయ్యద్ సాధిక్‌అలీ తెలిపారు. ఎస్సెస్సీ ఫలితాల్లో పాలేరు డివిజన్‌లో టాపర్లుగా నిలిచిన గట్టుసింగారం, జీళ్లచెరువు గ్రామాలకు చెందిన వాచేపల్లి భువనశ్రీ, శ్రీజ, వాచేపల్లి శిరీషలను వేదిక తరఫున అభినందించి శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వనజీవి రామయ్య స్ఫూర్తిని నింపేందుకు వారిచే మొక్కలు నాటించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులే భవితకు వారధులని, వారిని మరింత ప్రోత్సహించేందుకు తమ వేదిక తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్, మండల అధ్యక్షులు కలీమ్, గ్లోబల్-రెయిన్ పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్, నెల్లూరి వీరభద్రం, షేక్ జహంగీర్, విజయ్‌కుమార్ రెడ్డి, పాషా తదితరులు పాల్గొన్నారు.

● మతోన్మాద దాడులను ఖండించండి
ఖమ్మం మామిళ్లగూడెం: దళితులపై జరుగుతున్న దాడులను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్‌మాదిగ కోరారు. దళిత యువకుడిపై దాడిచేసి హింసించిన మతోన్మాదులను తక్షణమే అరెస్టు చేసి అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో ఓ దళితుడు ఆలయంలోకి ప్రవేశించాడనే నెపంతో దాడి చేయడం దుర్మార్గం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దళితులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బేడా బుడగ జంగం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చిన్నగంగయ్య, దక్కలి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరవరపు డేవిడ్‌రాజు, లంక వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, జంగం వెంకయ్య, కుక్కల కృష్ణ, బచ్చలకూరి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● 8న భూమిపూజ


సమావేశంలో మాట్లాడుతున్న శివాజీ

కామేపల్లి: కామేపల్లిలో శివాలయ పునర్నిర్మాణానికి ఈ నెల 8న భూమి పూజ చేయనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు గొట్టిపర్తి శివాజీ తెలిపారు. శనివారం ఆలయ శంకుస్థాపనకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి ఆయన విలేకర్లతో మాట్లాడారు. శ్రీ కాశీ వనాశ్రమ పీఠాధిపతులు పూజ్యశ్రీ చంద్రకాశీ ప్రసాద్ పర్యవేక్షణలో శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహంకాళీ రామనర్సయ్య, దమ్మాలపాటి శివాజీ, కేశగానీ నాగయ్య, అజ్మీరా హరినాయక్, జర్పుల రామారావు, అంతోటి అచ్చయ్య, కొర్ర రాములు, భూక్యా శ్రీనివాస్, సీతారాములు, శేషారావు, కృష్ణమూర్తి, దీవెల రామనర్సయ్య, తిరుపతయ్య, మనోజ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.